ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రదర్శనలో ఎ.కొండూరు గిరిజన మహిళలు

సభలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

భారీ ప్రదర్శన

ఉత్సాహం...ఉత్తేజం

- ఎరుపెక్కిన తిరువూరు
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ ప్రారంభం
- నేడు, రేపు ప్రతినిధుల సభ

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. మహాసభలో భాగంగా తిరువూరు పట్టణంలో సిపిఎం శ్రేణులు నిర్వహించిన భారీ ప్రదర్శన, బహిరంగ సభతో ఆ ప్రాంతం ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుతో ఉన్న జెండాలు ప్రజల చేతుల్లో రెపరెపలాడాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన యువతీ యువకులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలే కాకుండా సిపిఎం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వామపక్షవాదులు ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన జైబావి సెంటర్, చీరాల సెంటర్, మెయిన్ రోడ్డు మీదగా సభా ప్రాంగణానికి చేరుకుంది. సిపిఎం నేతలు ప్రదర్శన అగ్రభాగాన ఉన్నారు. వారికి ఇరువైపులా 25 మంది రెడ్‌శారీ వాలంటీర్లు కవాతూ చేసుకుంటూ ఉండి ముందుకు సాగారు. ప్రదర్శనలో ఏ కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన చిన్నారులు, తిరువూరు సుందరయ్య కాలనీకి చెందిన మహిళలు, చిన్నారుల కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలతో కోలాహలంగా సాగింది. ఏ.కొండూరు మండలంలో కిడ్నీ రోగులను ఆదుకోవాలని, మరణించిన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని తదితర నినాదాలతో కూడిన ఫ్లెక్సీలను తండాలకు చెందిన గిరిజన మహిళలు చేతబట్టి నృత్యం చేస్తూ ప్రదర్శనలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కోలాట నత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక సుగాలి కాలనీ సమీపంలోని సంకా వారి కళ్యాణ మండపంలో శని, ఆదివారాల్లో ప్రతినిధుల సభ జరుగుతుంది. ప్రతినిధుల సభా ప్రాంగణానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌గా నామకరణం చేశారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

బుడమేరుపై మంత్రుల సమీక్ష

- ముంపు నివారణపై సిఎంకు యాక్షన్ ప్లాన్ అందిస్తామని వెల్లడి
- 18న మరోసారి సమావేశం
- పెండింగ్ పనులను వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శ

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద నియంత్రణపై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ సమీక్షించారు. శుక్రవారం ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావుతో పాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు. వరదల సమయంలో బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతోపాటు 40 వేల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునే విధంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. సమీక్ష అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బుడమేరు నష్టాన్ని అందరం చూశామని, ఒక్కరోజే 50 వేల క్యూసెక్కుల వరద నీరు రావడం, మూడు చోట్ల గండ్లు పడటం జరిగాయన్నారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం ప్రస్తుతం 17,500 క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. 2014-19 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ.464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులను చేపట్టలేదన్నారు. 2014-19 కాలంలోనే ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్‌కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరును అభివద్ధి చేస్తామన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈనెల 18న మూడు శాఖల అధికారులతో ఇదే అంశంపై ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖలతో సమీక్ష చేస్తామన్నారు. బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్నదానిపై కూడా ప్రధానంగా చర్చించామన్నారు. దీనిపై డిజాస్టర్ మేనేజ్మెంట్‌తో కూడా చర్చించాల్సి ఉందన్నారు.

5న రంగవల్లి పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 5 తేదీన ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, బిల్లా ఓపెన్ మైండ్ సౌజన్యంతో విద్యార్థినులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. విజయవాడ ఎంజి రోడ్లోని సిద్ధార్థ మహిళా కళాశాలలో ఈ పోటీలు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతాయి. ముగ్గుల పోటీల్లో నాలుగు కేటగిరిలుంటాయి. మొదటి కేటగిరిలో విద్యార్థినులు 5,6,7 తరగతులు, రెండో కేటగిరీలో విద్యార్థినులు - 8,9,10 తరగతులు, మూడో విద్యార్థినులు - ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఉంటారు. ఉదయం 8 గంటలకు సంక్రాంతి సాంప్రదాయ పద్ధతుల్లో బోగిమంటలతోపాటు గంగిరెద్దులు, హరిదాసుల కళారూపాలతో ప్రారంభమవుతాయి. 8.30 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమవుతుంది. ఉదయం 9 నుండి 11 గంటల వరకు ముగ్గులు పోటీలు జరుగుతాయి. ప్రవేశం ఉచితం. స్పాట్ రిజిస్ట్రేషన్ ఉంటాయి. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సజనాత్మకత, సంస్కతి సమితి చైర్పర్సన్ పి.తేజస్వి పాల్గొంటారు. అలాగే దుర్గా మల్లేశ్వర మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.కల్పన, దుర్గా మల్లేశ్వర జూనియర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్, బిర్లా ఓపెన్ మైండ్స్ బాధ్యులు ఎస్.నీలిమ, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ మహిళా విభాగం బాధ్యులు ఎ.సంధ్యరాణి, ఎంబి విజ్ఞాన కేంద్రం

(మిగతా 2లో)

భావితరాల భవిష్యత్తుకు నాంది యువ కెరటాలు

ప్రారంభోత్సవంలో మంత్రులు సవిత, కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : భావితరాల భవిష్యత్తుకు నాంది యువ కెరటాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత అన్నారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్స్‌లో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న యువ కెరటాలు రెండు రోజుల కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులన్నారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి యువ కెరటాలు దోహదం చేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం, రేపటినుండి జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ యువతలో నూతన ఉత్తేజం కలిగించేందుకు యువ కెరటాలులి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ 2009లో 500 మందితో ప్రారంభించిన యువ కెరటాల కార్యక్రమానికి నేడు 13 వేల మంది విద్యార్థులు విచ్చేశారని అన్నారు. కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ మాట్లాడుతూ పాఠశాలల పిల్లలు సెల్ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు బండి రామకష్ణ మాట్లాడారు. ప్రముఖ గజల్ శ్రీనివాస్ విచ్చేసి మంచి గజల్స్ ఆలపించారు. తొలుత నాట్యచార్యులు డాక్టర్ చింత రవి బాలకష్ణ టీం కూచిపూడి బంద నత్యం, నూజివీడు త్రిపుల్ ఐటీ విద్యార్థులు యోగాతో వందేమాతరం నత్య ప్రదర్శన అలరించాయి. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. జిల్లా మత్స్యశాఖ వివిధ రకాల చేపలతో ఎక్వేరియం, సమగ్ర శిక్ష, విద్యాశాఖ, ఐసిడిఎస్, మెప్మా జలవనరుల శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది. స్థానిక డిఎంఎస్-ఎస్ విహెచ్ ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ షో, జన విజ్ఞాన వేదిక సైన్స్ షో ఏర్పాటు చేశాయి.మెప్మా పిడి పి సాయిబాబు, డిఇఓ పీవీజె రామారావు, ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాల సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు. టీక్వాండో క్రీడాకారుడు శివమ్ త్యాగిని మంత్రి కొల్లు శాలువ, మెమెంటోతో సత్కరించారు.

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

5న రంగవల్లి పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యులు కె.స్వరూపరాణి పాల్గొంటారు. రంగవల్లి పోటీల పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం ఎంబివికెలో జరిగింది.

హైందవ శంఖారావంనకు విస్తృత ఏర్పాట్లు

విహెచ్‌పి జాతీయ నాయకులు సత్యం జీ

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో ఈనెల 5న జరిగే హైందవ శంఖారావంను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యవర్గ సభ్యులు, క్షేత్ర సంఘ కార్యదర్శి జి.సత్యం జీ కోరారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామం ఎస్‌ఎల్‌వి ప్రాంగణంలో జరుగుతున్న హైందవ శంఖారావం బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఆలయాల పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ నడుం బిగించిందన్నారు. ఆలయాల స్వయం ప్రతిపత్తి ఉద్యమానికి కృషి చేస్తామని తెలిపారు. శంఖారావం సభకు 150 మంది స్వామీజీలు, పలువురు ఎంఎల్‌ఎలు, ఎంపిలు వస్తారని తెలిపారు. విహెచ్‌పి జాతీయ నాయకులు, శంఖారావం సభ అధ్యక్షులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ శంఖారావం సభ విజయవంతానికి మూడు నెలల నుంచి జన జాగరణ, జన సమీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 ఎకరాల్లో సభా ప్రాంగణం, 150 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. మీడియా సమావేశంలో విహెచ్‌పి నాయకులు తనికెళ్ల సత్య రవికుమార్, శ్రీ వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్ రాజు, ప్రాణేష్ పాల్గొన్నారు.

5న గన్నవరం నుండి రామవరప్పాడు వరకు వాహనాలు నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లిలో ఈనెల 5న హైందవ శంఖారావం సభ జరుగనున్న నేపథ్యంలో ఆరోజు ఉదయం ఐదు నుండి రాత్రి పది గంటల వరకు గన్నవరం నుండి రామవరప్పాడు వరకు ట్రాఫిక్ పూర్తిగా ఆపివేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గంగాధర్ తెలిపారు. శుక్రవారం కేసరపల్లి ఎస్‌ఎల్‌వి ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హనుమాన్ జంక్షన్ వైపు నుండి వచ్చు అన్ని ఆర్టీసీ బస్‌లు చిన ఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ ఎదురుగా కొత్త బైపాస్ రోడ్డు లో వెళ్లి నున్న గ్రామం వద్ద క్రిందికి దిగి పాయకాపురం, అజిత్ సింగ్ నగర్ మీదుగా విజయవాడ బస్టాండ్ కు వెళ్లాలన్నారు. మరల డౌన్‌లో కూడా అదే రూట్ లో రావవాలన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి

విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలను విరమించుకోవాలని, ఆ మీటర్ల కాంట్రాక్టును రద్దుచేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఎం.వి.ఆంజనేయులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తిలో కొన్ని ప్లాంట్లు ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్ళటంవలన వినియోగదారులమీద విపరీతమైన భారాలు పడుతున్నామన్నారు. ఇప్పుడు విద్యుత్ పంపిణీ వ్యవస్థ కూడా ప్రైవేటు కంపెనీల చేతులలోకి వెళితే మొత్తం విద్యుత్ రంగం ప్రైవేటీకరణ జరిగిపోతుందన్నారు. ఇది వినియోగదారులకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తుందని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజు, యు.వి.కృష్ణయ్య పాల్గొన్నారు.

NAME CHANGE

I, RAVINUTALA SARVANI W/O RAVINUTALA VENKATA KISHORE R/o D.No. 32-41-16, 4TH LINE ELURU ROAD, REVENUE COLONY, MACHAVARAM, NTR DISTRICT A.P. INDIA, PIN -520004. HAVE CHANGED MY NAME RAVINUTALA SARVANI TO RAVINUTHALA SARVANI W/O RAVINUTHALA VENKATA KISORE SAME AS INTI- MATED TO THE GENRAL PUBLIC

NAME CHANGE

I. RAVINUTALA VENKATA KISHORE S/O VENKATA SUBBARAO R/o D.No. 32-41-16, 4TH LINE ELURU ROAD, REVENUE COLONY, MACHAVARAM, NTR DISTRICT A.P. INDIA, PIN - 520004. HAVE CHANGED MY NAME RAVINUTALA VENKATA KISHORE TO RAVINUTHALA VENKATA KISHORE S/O RAVINUTHALA VENKATA SUBBA RAO SAME AS INTIMATED TO THE GENRAL PUBLIC

IN THE COURT OF THE 7th ADDITIONAL DISTIRCT JUDGE: VIJAYAWADA
O.S.No. 104/2021

Between:
Angirekula Anjaneyulu ... Petitioner/Plaintiff
AND
Angirekula Adilakshmi and 4 others ... Respondents/ Defendants

Address:
Respondent No.4:
Kondapalli Venkata Naga Satyavani, W/o. Kondapalli Ravi Kumar, Hindu aged about 40 years, R/o. Door No. 23-36-13/1, 3rd floor, Srilakshmi Balaji Enclave, Lakshmi Nagar, Vijayawada.

పై నెంబర్ దావాలోని ఐ.ఏ.నెం.130/2024 మరియు 146/2024 పిటిషన్‌లో 4వ రెస్పాండెంట్ సదరు ఐ.ఏ. నోటీసుల నిమిత్తం శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున సదరు 4వ రెస్పాండెంట్ అయిన కొండపల్లి వెంకట నాగసత్యవాణి ది.22-01-2025వ తేదీ ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 22-01-2025

T. BHAIRRAJU, ADVOCATE,
Flat No.GF-1, MAK Grandeur,
Brahmaiahpantulu Street,
Satyanarayanapuram, Vijayawada-520011. Ph:9848263285

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : ELURU
E.P.No.39/2021
IN
O.S.No.18/1997

Between:
Vadlapatla Mallik ...D.H.R
AND
Vadlapatla Prameela Devi & Others ...J.D.R

TO:
4th J.D.R: Smt. Kamineni Gayatri
W/o Ram Mohan Rao, Lorry Transport Business, Auto Nagar, Vijayawada.

పై గ్రంధములో డి.హెచ్.ఆర్. తన వాటాకి రాబడిన వాటాలు పొందుటకు పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు ప్రతివాదులకి నోటీసు ఆర్డరు వేసియున్నారు. మీకు ఎన్నిమారులు నోటీసు జారీ చేసిననూ తీసుకొనకపోవుట చేత శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయమని ఆర్డరు వేసినారు. కావున మీరు వ్యక్తిగతముగా కాని మీ అడ్వకేట్ ద్వారా కాని ది.**29-01-2025**వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడును.

//BY ORDER//

P.S.CHAND
Eluru, Advocate, Eluru.
02-01-2025. Cell: 9440111566

దావా సమన్లు

IN THE COURT OF THE HON□BLE V ADDL. DISTRICT JUDGE AT GUNTUR
O.S.NO. 211/2014

Between:
Mudigonda Srinivasa Rao ... Plaintiff
And
M/s Viswas Real Estate & Infrastructure India Ltd.,, Rep. by its Mg. Director K.Satyanarayana and others ..Defendants

To,
D-85: Pichuka Rohini Kumari,
W/o.Pidi Naga Mallikarjuna Rao,
R/o. Door No.24-28/7-7, Durgapuram,
Vijayawada, Krishna District.

పై నెంబరు దావాలో ప్రతివాదికి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది ది.09-01-2025 న ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 09-01-2025

యడ్లపల్లి కోటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్, 2/18, బ్రాడీపేట,
గుంటూరు సెల్: 9397107449

BEFORE THE HON'BLE JUDGE IV FAMILY COURT AT VIJAYAWADA
F.C.O.P. No.1610 OF 2023

Smt. Sakkuri Abhinaya
@ chandana ... Petitioner
AND
SakkuriKalayan .....Respondent

SakkuriKalayan, S/o. (Late) Bhagavatirao, aged about 35 years, private employee, resident of Door No.1-59, MantdaVillage, Pamimdi Mukala Mandal, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము పై కోర్టు వారు ది.16-1-2025నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ది.16-1-2025న ఉదయం గం.10.30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

Next adjournment 16.01.2025

K. SOBHAN BABU
Advocate for petitioner
Vijayawada , Ph:9948169999

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,రాజమహేంద్రవరం
IANo.1263/2024 in
O.S.No.73/2021

Between:
Pala Sai Nageswara Rao, **..Petitioner/Plaintiff**
and
Yanamandra Durga Prasad (died) And Others
...Respondetns/Deffendant

2) Yanamandra Srirama Lakshmi, w/o.late Y. Durga Prasad, Hindu, aged 47 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.
3) Yanamandra Vishnu Viswateja, S/o.late Y. Durga Prasad, Hindu, aged 25 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.
4) Yanamandra Lakshmi Radha Vyshnavi D/o.late Y. Durga Prasad, Hindu, aged 23 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.

2,3,4 Respondetns/Deffendant

పై నంబరు పిటీషన్‌లో మొదటి ప్రతివాది మరణించగా మిమ్ములను వారసులుగా చేర్చమన్న పిటీషన్‌లో 2,3,4, రెస్పాండెంట్లు / డెఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవెను. లేని యెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

VADREVU.V.S.S.మల్లపరాజు
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
02-01-2025 సెల్:9866176772

यूनियन बैंक ऑफ इंडिया यूनियन బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

లబ్బీపేట శాఖ,
డోర్ నెం.39-10-5, వి.యన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్:8928903431,ubin0803430@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

టూ :

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ ధనాల శ్రీనివాసరావు, తండ్రి: తాతయ్య, **2) శ్రీమతి ధనాల శ్రీదేవి,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం.5-7/8-19, కె.యల్ రావు పార్క్ వెనుక, చిట్టినగర్, విజయవాడ-520004.

స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: విజయవాడ, విద్యాధరపురం, చిట్టినగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ వార్డ్ నెం.5/2, ఆర్.యస్ నెం. 144/5 & 1, డి.నెం.5-7/8-19 సమీపంలో మొత్తం 83.35 చ॥గ॥లలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా. దీనికి హద్దులు: **తూర్పు:** శ్రీమతి డోగిపర్తి భారతిదేవి గారి ఆస్తి, **దక్షిణం:** ఐటమ్ నెం.4 (ఇంటి నెం.1), **పడమర:** 12 అడుగుల జాయింట్ రోడ్, **ఉత్తరం:** దారిరేవుల జార్జి & ఒంగోలు శ్రీనివాసరావు గార్ల ఆస్తి. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో 1వ అంతస్తులో 600 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో అన్ని సౌలభ్య హక్కులతో నిర్మించిన రెసిడెన్షియల్ ఫ్లాట్ శ్రీ ధనాల శ్రీనివాసరావు, తండ్రి.తాతయ్య గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** స్టేర్ కేస్ & కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

డిమాండ్ నోటిసు తేది: 04-04-2018 **స్వాధీనత నోటిసు తేది: 20-08-2018**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ దేవిరెడ్డి జగదీష్, తండ్రి: దుర్గారావు, **2) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), డోర్ నెం.76-8/2-9/2, మానవ్‌మందిర్ రోడ్, భవానిపురం, విజయవాడ, **3) శ్రీ దేవిరెడ్డి శివకుమార్,** తండ్రి: దుర్గారావు, **4) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం. జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, భవ్య రెసిడెన్సి, గొల్లపూడి గ్రామం, అయ్యప్ప స్వామి గుడి వెనుక, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ.

స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: కృషాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయితి, గొల్లపూడి గ్రామం, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జిఎఫ్-2, ప్లాట్ నెం.13 డోర్ నెం.4-43 సమీపంలో సర్వే నెం.553/4 కలిగి మొత్తం 232.27 చ॥గ॥ల లేదా 196.42 చ॥మీ॥లలో 38.7 చ॥గ॥ల లేదా 32.358 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** గాడె రత్న కుమారి గారికి చెందిన ప్లాట్ నెం.1, **దక్షిణం:** చిట్టినేని సీతయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం:** ప్లాటు నెం.12. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "భవ్య రెసిడెన్సి" ఫ్లాట్ నెం.జియఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించబడిన అపార్ట్‌మెంట్స్ ఈ దిగువ హద్దులులో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, పైన నాలుగు హద్దులతో కలిగిన ఫ్లాట్‌తో పాటు 916 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 40 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో కామన్ ఏరియా.

డిమాండ్ నోటిసు తేది: 11-07-2018 **స్వాధీనత నోటిసు తేది: 22-05-2019**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి కొమ్ము లక్ష్మి, భర్త: వెంకట సత్య రామ ప్రసాద్, **2) శ్రీ కొమ్ము వెంకట సత్య రామ ప్రసాద్,** తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.23-24।54, సి-బ్లాక్, పెంట్ హౌస్, 3వ ఫ్లోర్, సాయి శ్యామ సుందర నిలయం, బ్రహ్మయ్య పంతులు రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: విజయవాడ, సత్యనారాయణపురం, బ్రహ్మయ్య పంతులు రోడ్డు, విజయవాడ మున్సిపల్ వార్డు నెం.21/1, ప్రస్తుత వార్డు నెం.13, రెవెన్యూ వార్డు నెం.8, డోర్ నెం.23-24-54 & 54ఏ (పాతది), డోర్ నెం.23-24-53 (కొత్తది), అసెస్‌మెంట్ నెం.17988ఏ/8 (పాతది),అసెస్‌మెంట్ నెం.435409 (కొత్తది) కలిగి మొత్తం 245.52 చ॥గ॥ల లేదా 205.28 చ॥మీ॥లలో 16 చ॥గ॥ల లేదా 13.37 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** తూపర్ని వెంకటాచర్యులు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** భగవానదాసు గారి బౌండరి వాలు, **పడమర:** మూరబోయిన చంద్రరావు **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "సాయి శ్యామ సుందర నిలయం" 3వ ఫ్లోర్‌లో నిర్మించబడిన రెసిడెన్సియల్ ఫ్లాటు మరియు 459.55 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 20 అడుగుల కామన్ ఏరియా, 20 అడుగుల పార్కింగు ఏరియా శ్రీమతి కొమ్ము లక్ష్మి భర్త. వెంకట సత్య రామ ప్రసాదు గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** మెట్లు మరియు కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

డిమాండ్ నోటిసు తేది: 06-04-2021 **స్వాధీనత నోటిసు తేది: 10-01-2022**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ కిలారు శివ ప్రసాద్, తండ్రి: రామ మోహన్‌రావు, **2) శ్రీ బోడె వెంకటేశ్వరరావు,** తండ్రి: నాగయ్య, ఫ్లాట్ నెం. యస్.ఎఫ్-2, 2వ ఫ్లోర్, డి.నెం.13-99, అన్నపూర్ణ నిలయం, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా-521137

స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్టార్, పోరంకి గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్ నెం. 430/12 కలిగి మొత్తం 274.10 చ॥గ॥లలో 54.42 చ॥గ॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** తోటకూర చలపతిరావు గారికి చెందిన సైట్, **దక్షిణం:** బజార్, **పడమర:** బోడె కోటేశ్వరరావు గారికి చెందిన సైట్, **ఉత్తరం:** కర్లపూడి వెంకటేశ్వరరావు గారికి చెందిన సైట్. **షెడ్యూలు-2:** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "అన్నపూర్ణ నిలయం" ఫ్లాట్ నెం. యస్.ఎఫ్-2, 2వ ఫ్లోర్, డి.నెం.13-99లో నిర్మించబడిన రెసిడెన్సియల్ ఫ్లాటు మరియు 815.00 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 258.00 చ॥అ॥ల బాల్కని ఏరియా, 135.00 చ॥అ॥ల కామన్ ఏరియా, 125.00 చ॥అ॥ల పార్కింగు ఏరియా **శ్రీ కిలారు శివ ప్రసాద్,** తండ్రి: రామ మోహన్‌రావు గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు మరియు కారిడార్.

డిమాండ్ నోటిసు తేది: 24-01-2022 **స్వాధీనత నోటిసు తేది: 13-12-2023**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) **క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ, డోర్.నెం. 39-10-5, వి.యన్.ఆర్. టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10.వారు సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ Act 2002.క్రింద తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారు అందులో నిర్మిత సమయంలో బకాయిలు చెల్లించమని కోరినారు.

మీరు తగు నోటీసుకు స్పందించనందున అధీకృత అధికారి సెక్షన్ 13(4) Act రీడ్ విత్ రూల్ 6/8 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002, క్రింద ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

తగు ఆస్తులను స్వాధీనం చేసుకునపటికి మీరు బ్యాంకు కు బాకాయి చెలించలేదు కునుక మీ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఈ-వేలం ద్వారా అమ్ముటకు అధీకృత అధికారి నిర్ణయించడమైనది. ఈ-వేలం సమయం, తేదీ, రిజర్వు ధర సర్వీస్ ప్రొవైర్ వివరములు విడిగా తెలియచేయబడును మీరు గనక బ్యాంకు కు బకాయ ,వడ్డీ, ఖర్చులు ఈ వేలం సమయం లోపు చెలించనట్లయితే ఈ-వేలం ప్రక్రియ ఆపబడును మరియు సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధముగా మీరు మీ ఆస్తిని రెడీమ్ చేసుకోవచ్చు.

తేది : **02-01-2025**
ప్రదేశం : **విజయవాడ**

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

9న బహిరంగ వేలం

ప్రజాశక్తి - గుడివాడ : ఏపిఎస్‌బిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడ వారి ఆదేశాల ప్రకారం గుడివాడలోని ఏపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపో పరిధిలోని వివిధ ప్రభుత్వ మద్యం షాపులకు సంబంధించిన వస్తువులకు ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ సిహెచ్ఎస్ విజయబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో 103 ఫ్రీజర్లు ఒక్కొంటికి నిర్ణయించిన ధర రూ.18,900లు, 98 ఇన్వర్టర్ అండ్ బ్యాటరీస్ ఒక్కొంటికి నిర్ణయించిన ధర రూ.15,525లు, 101 క్యాష్ చెస్ట్‌లు ఒక్కొంటికి నిర్ణయించిన ధర రూ.5,100లు, 200 స్కానర్‌లు ఒక్కొంటికి నిర్ణయించిన ధర రూ.2837లు, 79 క్యాష్ కౌంటింగ్ మెషిన్స్ ఒక్కొంటికి నిర్ణయించిన ధర రూ.675లు అలాగే అదనంగా జిఎస్‌టి 18శాతంతో గుడివాడలో వేలం వేస్తామన్నారు. వివరాలకు 7893130022, 97043 77942 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ వేలాన్ని కృష్ణాజిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, గుడివాడ డిపో మేనేజర్ వారి ఆధ్వర్యంలో గుడివాడ జనార్ధనపురం ఎపిఎస్‌బిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోలో జరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

డిఆర్‌పి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా డిఆర్‌డిఏ కార్యాలయం ఆధ్వర్యంలో డిఆర్‌పి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, డి.కే. బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పిఎం ఫార్మలైజేషన్ స్కీమ్ 2029 నాటికి ఆంధ్రప్రదేశ్లో 30000 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలనే లక్ష్యంతో ఉందని అవగాహన కల్పించడం, హ్యాండ్ హోల్డింగ్ అందిస్తామన్నారు. ఈ మిషన్లోని ముఖ్యభాగం సంభావ్య వ్యాపారవేత్తలకు, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ను అధికారించడానికి మద్దతు, ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రోత్సాహక ప్రాతిపదికన మండలస్థాయిలో జిల్లారిసోర్స్ పర్సన్లను నియామకం చేయాలని యోచిస్తోందన్నారు. దీనికోసం డిఆర్‌పిల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందన్నారు. .2024 నవంబర్ 1 నాటికి 21 నుండి 30 సంవత్సరాలు ఉండి డిగ్రీ చదువుకున్న యువతీ యువకులు అందరు అర్హులేనన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 7వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జనవరి 10 తేదీన రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు బి.రాము, ఫోన్ నెం. 9885047939 సంప్రదించాలని సూచించారు.

మినుములో కలుపు యాజమాన్యంపై శిక్షణ

ప్రజాశక్తి ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బందం ఘంటసాల మండలంలోని దాలిపర్రు గ్రామంలో వరి మాగాణి మినుములో కలుపు యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా సమన్వయకర్త డా.డి సుధారాణి మినుములో రెండు లేదా మూడు ఆకుల దశలో లోనే కలుపు నివారించుకోవాలని, 20 నుంచి 25 రోజుల దశలో ఇమాజితాపైర్ మార్కెట్లో పర్స్యూట్ 200 ఎంఎల్ 200 లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. అలానే మినుము పంటలో బంగారు తీగ కలుపు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి, రైతులు, ఏపిఏ సత్యదేవ్ పాల్గొన్నారు. అలానే తాడేపల్లి గ్రామంలో మినుము పంటపై క్షేత్ర సందర్శన చేశారు.

టిడ్కో రుణాలు రద్దు చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టిడ్కో రుణాలు అసలు వడ్డీ మొత్తం మాఫీ చేయాలని కోరుతూ టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ధర్నా నిర్వహించారు. స్థానిక టిడ్కో గృహాల వద్ద టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ టిడ్కో గృహాలకు బ్యాంకు నుండి బెదిరింపులు, కాలనీలో సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం బ్లాక్ వారిగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అద్దాల లక్ష్మీ, వై.సత్యవతి, సమ్మెట గోపాలకష్ణ, దోల లక్ష్మి, గోకవరపు సత్యవతి, షేక్ రహీమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో సభ్యులుగా చేర్చాలని వినతి

ఆందోళన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో ఉన్న చేపల చెరువు సొసైటీని కొందరు మాత్రమే సభ్యులుగా ఉండి ఆదాయం పొందుతున్నారని, దానిని పేదలైన మిగిలిన వారిని కూడా సభ్యులుగా చేర్చుకోవాలని కోరుతూ పలువురు కంకిపాడులోని మత్స్యశాఖ ఆక్వా కల్చర్ ప్రయోగశాల ఏవో మంజూషకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా 250 మంది సభ్యులతో కూడిన చేపల చెరువుల సొసైటీలో ప్రస్తుతానికి 110 మంది మాత్రమే ఉన్నారని, వీరందరూ 60 సంవత్సరాలు పైబడిన వారని, వీరు సాగు చేయలేక వేరే వారికి లీజుకి ఇచ్చి వాటిపై వస్తున్న ప్రతిఫలాన్ని అనుభవిస్తున్నారన్నారు. అలాగే గ్రామంలో 40 కుటుంబాలు పేదరికంలో ఉండి సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవాలని పది సంవత్సరాలుగా అధికారులను విన్నవించు కుంటున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి సొసైటీలో సభ్యులుగా అవకాశం కల్పించి వారికి జీవనోపాధి చూపించాలని కోరారు. అలాగే గంగూర్ ఫిషరీస్ కమిషనర్ కార్యాలయంలో కూడా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజా, పచ్చికళ్ళ బెనర్జీ, ఇంటూరు జగదీష్, పిల్లలమర్రి బాబూరావు, చాట్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ మరణించిన వంట, పారిశుద్ధ్య కార్మికులు, నైట్ వాచ్మెన్ లకు జీవితబీమా సౌకర్యం కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. చల్లపల్లి మండలం నిమ్మగడ్డ ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికురాలిగా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన కొప్పుల వెంగమ్మ కుటుంబ సభ్యులను సురేష్ బాబు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చాలీచాలని అతి తక్కువ వేతనాలతో సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ కార్మికులు మరణిస్తే ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందక పోవటం బాధాకరమన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేలా కార్మికులు అందరికీ ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పించాలని,మట్టిఖర్చులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, వంట కార్మికుల సంఘ సభ్యులు సమకూర్చిన ఆర్థిక సాయాన్ని వెంగమ్మ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్న కేశవ,వంట కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు మద్దాల నాగరాణి,కాకి సుకన్య,మాతంగి చిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గూడూరు : మహాత్మ సావిత్రి బా పూలే జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు మండలం మల్లవోలు జెడ్పీ హై స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిబిరంలో కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య శాల కంటి వైద్య నిపుణుడు డా.భానుమూర్తి విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి ఆపరేషన్లు అవసరం వున్న వారికి ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ శిబిరంలో ఆ శాఖ రాష్ట్ర కార్యదర్శి గోవాడ ప్రశాంతి స్కూల్ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : సక్రమ ఎదుగుదల, ఎముకల పుష్టికి పౌష్టిక ఆహారం తోడ్పడుతుందని సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలోని మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ శుక్రవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులను పరిశీలించారు. అంగన్వాడీ ఆవరణలో పెంచిన కూరగాయలు, ఆకుకూరల మొక్కలు పరిశీలించి అంగన్వాడి కార్యకర్త ముంతాజ్ అభినందించారు. చిన్నారులతో ఆటలు ఆడించి, పాటలు పాడించి వారి అభ్యాసనా సామర్థ్యం పరిశీలించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ సిహెచ్ ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేశ్ కుమార్

కోడిపందేలు, జూదం నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కోడిపందేలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఉయ్యూరు మండల తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం పందేలు, పేకాట నిరోధంపై అధికారులు, ఉద్యోగులతో మండల కమిటీ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో శేషగిరిరా వు, పశువైద్యురాలు వీణ, ఉయ్యూరు కమిషనర్ వెంకటేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నా రు. మండలపరిధిలో ఇప్పటివరకు 9 మందిని బైండోవర్ చేసినట్లు తహసీల్దార్ తెలి పారు.

బెదిరింపులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - గుడివాడ : గతంలో వైసిపికి చెందిన అట్లూరి నానాజీ వికలాంగుడినైన తనపై ఇష్టానుసారంగా మాట్లాడి బెదిరించినందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు 1టౌన్ సిఐ కె.శ్రీనివాస్‌కు ఫిర్యాద్ చేశారు. శుక్రవారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో మజ్జాడి నాగరాజు మాట్లాడుతూ 2023వ సంవత్సరంలో అట్లూరి నానాజీ తాను దివ్యాంగుడని తెలిసి కూడా ఉద్దేశ్యపూర్వకంగా వ్యక్తిగత దూషణ చేసి బూతులు తిట్టి నా రెండో కాలు కూడా తీసేస్తానని వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా బెదిరించాడని, వెంటనే అతనిని అరెస్టు చేసి న్యాయం చేయాలని కోరారు.

సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చిన్నగొన్నూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఈఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాన్ని శుక్రవారం ప్రారంభించారు. 12 లక్షల రూపాయలతో రెండు సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కోటప్రోలు నాగు తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బినామీ పేర్లతో కొట్టేసిన వందల ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకుడు శొంఠి నాగరాజు కృత్తివెన్ను, బంటుమిల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు శుక్రవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎంఎల్ఎ కత్తివెన్ను మండలంలోని పల్లిపాలెం, చిన్న గొల్లపాలెం, ఇంతేరు, నిడమర్రులలో ప్రభుత్వ భూములన్నీ బినామీ పేర్లతో పలువురికి అంటకట్టారని, దీనికి అధికారులు తలొగ్గారని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇప్పుడు బినామీ పేర్లకు ఎలా వెళ్ళిందో సర్వే చేయాలని కోరారు. అలాగే బంటుమిల్లి మండలంలో గత పది సంవత్సరాల నుంచి ఇంటింటికి మంచినీరు ఇస్తామని గత ప్రభుత్వాలు గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్న ప్రజలకి ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలని కోరారు.

విద్యుత్ భారాలపై మరో బషీర్‌బాగ్ ఉద్యమం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ, తిరువూరు : రాష్ట్ర ప్రజలపై మోపిన వేల కోట్ల విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు జరిగే సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం 25వ మహాసభలో భాగంగా శుక్రవారం తిరువూరులో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరిగాయి. పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో జిల్లా నలుమూలల నుంచి సిపిఎం శ్రేణులు, అభిమానులు, కార్మికులు, పెద్దఎత్తున తరలి వచ్చారు. సభకు ముందు పట్టణంలో రెడ్‌షర్ట్, రెడ్‌శారీస్‌తో భారీ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. సభనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలు తగ్గించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమాన్ని తలపించే విశాల ఐక్య ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలంటూ నాలుగు రకాల ఛార్జీలను ప్రజలపై మోపిన ఆనాటి సిఎం జగన్మోహన్‌రెడ్డిని బాదుడే బాదుడు అన్న నేటి కూటమి ప్రభుత్వంలో కూడా ఉమ్మడి బాదుడు వచ్చిందన్నారు. రూ.99 నాణ్యమైన మద్యం అంటున్న సిఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం నాణ్యమైన, తక్కువ రేటుకు విద్యుత్ సరఫరా చేయాలని, బియ్యం, కందిపప్పు, ఇతర నిత్యావసరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి మంచినీరు లేక కిడ్నీ వ్యాధితో పిట్టల్లా రాలిపోతున్న ఏ కొండూరు, గంపలగూడెం తదితర మండలాల పరిధిలోని ప్రజలకు నాణ్యమైన కృష్ణాజలాలు పంపిణీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి మానవత్వం లేదనిన్నారు. 2047 విజన్ ఏమో కానీ దెబ్బతిన్న రోడ్ల గుంతలు పూడ్చాలని కోరారు. రూ.1500 ఆడబిడ్డ నిధి, విద్యుత్ చార్జీలు తగ్గింపు, సూపర్ సిక్స్ అమలు కాకపోతే పోరాడతామని హెచ్చరించారు. సిపిఎం సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు మాట్లాడుతూ తిరువూరు ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యాన ఎన్నో భూ పోరాటాలు సాగాయని గుర్తుచేశారు. తద్వారా ఎంతో మందికి భూములు ఇప్పించగలిగారని చెప్పారు. అందుకే ఈ ప్రాంత ప్రజలు ఎర్ర జెండా చెంతన ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్. శ్రీనివాస్, పి.వి.ఆంజనేయులు, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, పంతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యండ్రాతి వెంకటేశ్వరరావు స్తూపం ఆవిష్కరించిన దృశ్యం

పునరుద్ధరించిన యండ్రాతి వెంకటేశ్వరరావు స్తూపం ఆవిష్కరణ

ప్రజాశక్తి- తిరువూరు : తిరువూరు మదర్ రోడ్డు దళితపేటలో ఉన్న కమ్యూనిస్టు యోధులు యండ్రాతి వెంకటేశ్వరరావు స్తూపం పునరుద్ధరణ శుక్రవారం జరిగింది. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా 25వ మహాసభ సందర్భంగా ఈ స్తూపాన్ని పార్టీ సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. పార్టీ మధిర రోడ్డు శాఖ కార్యదర్శి మరకాల రాము అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిత్యం ఉద్యమించి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వెంకటేశ్వరరావు స్తూపాన్ని సుమారు 45 సంవత్సరాల క్రితం మధిర రోడ్డు దళితపేట ప్రజలు ఆయన స్మృతులకు గుర్తుగా నిర్మించుకున్నారని నాగేశ్వరరెడ్డి గుర్తుచేశారు. అప్పుడు నిర్మించిన ఈ స్తూపం శిథిలమవడంతో స్థానిక ప్రజలు సిపిఎం మహాసభ సందర్భంగా పునరుద్ధరించుకోవడం అభినందనీయమని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ అన్నారు. పేదలకు అన్యాయం జరిగితే వెంకటేశ్వరరావు సహించేవారు కాదని, వాటి పరిష్కారం కోసం అధికారులతో పోట్లాడేవారని గుర్తు చేశారు. ఉద్యోగ అవకాశాలుఉన్నా కమ్యూనిస్టు కార్యకర్తగా తిరువూరు ప్రాంత అభివద్ధికి కషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, విజయవాడ ఎంబివికె ఇన్చార్జి బి.ఆర్.తులసీరావు, సిపిఎం స్థానిక నాయకులు మరకాల ప్రకాశరావు, ఇజ్రాయిల్, బల్లిపర రమేష్, కొత్తపల్లి నాగులు, అలవాల వెంకట్, యండ్రాతి వెంకటేశ్వరరావు కుమార్తెలు, మనుమరాలు, దళితపేట ప్రజలు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన తిరువూరు

ప్రజాశక్తి - తిరువూరు, విజయవాడ : సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన భారీ ప్రదర్శన, బహిరంగ సభతో తిరువూరు పట్టణం ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుతో ఉన్న జెండాలు ప్రజల చేతుల్లో రెపరెపలాడాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన యువతీ యువకులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలే కాకుండా సిపిఎం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వామపక్షవాదులు ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన జైబావి సెంటర్, చీరాల సెంటర్, మెయిన్ రోడ్డు మీదగా సభా ప్రాంగణానికి చేరుకుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, జిల్లా కార్యదర్శి డివి.కష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేంద్రప్రసాద్, కోట కళ్యాణ్, ఎన్.సిహెచ్. శ్రీనివాస్, పివి.ఆంజనేయులు, శ్రీదేవి ప్రదర్శన అగ్రభాగాన ఉన్నారు. వారికి ఇరువైపులా 25 మంది రెడ్‌శారీ వాలంటీర్లు కవాతూ చేసుకుంటూ ఉండి ముందుకు సాగారు. ప్రదర్శనలో ఏ కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన చిన్నారులు, తిరువూరు సుందరయ్య కాలనీకి చెందిన మహిళలు, చిన్నారుల కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలతో కోలాహలంగా సాగింది. ఏ.కొం డూరు మండలంలో కిడ్నీ రోగులను ఆదుకోవాలని, మరణించిన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని తదితర నినాదాలతో కూడిన ఫ్లెక్సీలను తండాలకు చెందిన గిరిజన మహిళలు చేతబట్టి నృత్యం చేస్తూ ప్రదర్శనలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎర్ర జెండ, ఎర్ర జెండా ఎన్నియల్లో, పల్లెపల్లెకు ఎగరాలి ఎర్ర జెండా పాటలకు చేసిన కోలాట నత్యాలు ఆకట్టుకున్నాయి. ర్యాలీలో మహిళలు, యువతీ యువకులు వందలాదిగా పాల్గొన్నారు. పట్టణ ప్రజలు సిపిఎం ర్యాలీని చూసి ఆశ్చర్యపోయారు. ఇంత మంది ప్రదర్శనకు రావటం శుభ పరిణామమని పలువురు చర్చించుకోవడం కనిపించింది. ప్రదర్శనలో పాల్గొన్న వారికి సిపిఎం వాలంటీర్లు ఆయా సెంటర్లలో మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. పోలీసుల అవసరం లేకుండా ప్రదర్శన ముందుకు సాగడం సిపిఎం శ్రేణుల క్రమశిక్షణ తెలియజేసింది. క్రమశిక్షణతో, ఉత్తేజకరమైన ప్రదర్శన నిర్వహించిందని పలువురు వ్యాఖ్యానించుకోవడం కనిపించింది. ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు జగన్, జిల్లా నాయకులు అప్పన్న, పంబి వెంకటేశ్వరరావు, పి.తులసిరాణి తదితరులు ఆలపించిన విప్లవ గేయాలు ప్రజలను ఆలోచింపజేశాయి. చీమలపాడుకు చెందిన మహిళలు, యువకులు చేసిన ఆజాదీ నృత్య ప్రదర్శన, విజయవాడకు చెందిన చిన్నారి వై.కావ్య ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి.

తులసీరావు

నాగేంద్ర ప్రసాద్

డి.వి.కృష్ణ

విప్లవ గీతాలు ఆలపిస్తున్న పిఎన్ఎం కళాకారులు

కోలాటం చేస్తూ...

డప్పుల నృత్యాలు

కళాకారిణి నృత్యం

శ్రీనివాసరావు

రోటా ఫెయిర్ ఎక్స్‌పో 2025 ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కూటమి ప్రభుత్వం పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనీ, యువ పారిశ్రామిక వేత్తలకు చేయూత అందించాలనే సంకల్పంతో ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. విజయవాడ వేదికగా రోటా ఫెయిర్ ఎక్స్‌పో 2025 జరగడం సంతోషకరమని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్లో రోటా ఫెయిర్ ఎక్స్‌పో 2025 మూడు రోజులపాటు జరగనుంది. రోటా ఫెయిర్ ఎక్స్‌పో 2025లో 120 కంపెనీల స్టాల్స్‌ను ప్రదర్శించారు. శుక్రువారం ఉదయం రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్టాల్స్‌లో పలు సంస్థలు ప్రదర్శించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని ప్రాంతానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. వ్యాపార లావాదేవీలకు సబంధించిన కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ బాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు రోటా ఫెయిర్ జరగనుందని, సుమారు పదివేల మంది సందర్శకులు ఈ ఫెయిర్ ని సందర్శించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సంక్రాంతి పండుగ షాపింగ్‌కు రోటా ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నగర ప్రజలు రోటా ఫెయిర్‌ను సందర్శించాలని ఆయన కోరారు. ఈ పేరు ద్వారా వచ్చే నగదును పోలియో నిర్మూలన కోసం వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మిడిల్ టౌన్ కార్యదర్శి సుందర్ రెడ్డి, రోటా ఫెయిర్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్లు చిన్నం మధుబాబు, అమూల్య శ్రీనివాస్, క్యూనిక్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనంద్ రెడ్డి, కమిటీ సభ్యులు నాని, అమిత్, ఉదయ్, పోకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

7న సామూహిక రాయబారం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని, ఆదానీ కంపెనీతో ఒప్పందాలను రద్దు చేసి, ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించే సామూహిక రాయభార కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, బి రమారావు, పి కృష్ణలతో కలిసి కాశీనాథ్ మాట్లాడారు. 2025-26 సంవత్సరం విద్యుత్ ఎ.ఆర్.ఆర్. పంపిణీ సంస్థలు సమర్పించిన టారిఫ్ ప్రతిపాదనలపై అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటల సమయములో విజయవాడలోని ఎ-1 కళ్యాణమండపంలో జరుగుతుందని, దీనిలో విద్యుత్ వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సర్వీసు నెంబర్‌తో సహా అర్జీలను సమర్పించి, వారి వారి అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు. ఇప్పటికే రూ. 6,072 కోట్ల విద్యుత్ భారాలు మోపిన కూటమి ప్రభుత్వం మరో రూ. పది వేల కోట్లు భారాలు మోపడానికి అంతా సిద్దం చేస్తుందని అన్నారు. ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలని ఈ నెల 7న నిర్వహించేసామూహిక రాయభార కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారాలుమోపే విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగరంలో జరుగుతున్న పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్ లో పరుగు పందెంలో అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించిన ధారావత్ చంద్రశేఖర్ (25) కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయం కింద గిరిజన, పోలీస్ శాఖల తరపున రూ .25 వేలు చొప్పున మొత్తం రూ.50 వేలు మతుడి కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. మచిలీపట్నం నుంచి మతుడి స్వగ్రామానికి భౌతికాయాన్ని తరలించేందుకు అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ.కొండూరు మండలం, జీలకొండ గ్రామానికి చెందిన దారావత్ చంద్రశేఖర్ మరణం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఎంతో భవిష్యత్తు కలిగిన ఆ యువకుడు మరణించటం దురదష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ కమిషన్ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా ఎస్టి కమిషన్ సభ్యుడిగా తగిన కషి చేస్తామని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అంతకుముందు ఆయన స్థానిక బెల్ గెస్ట్ హౌస్ లో అదనపు ఎస్పి వివి నాయుడు, బందరు ఆర్డీవో కే స్వాతి, తహసిల్దార్ మధుసూదనరావు, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి తదితర అధికారులతో యువకుడి మరణానికి గల కారణాలు తదితర అంశాలపై చర్చించారు. బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్, గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు భుక్యా సమీర్ నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఇస్లావత్ హనుమంతు నాయక్, బి వాసు నాయక్ ఉన్నారు.

చంద్రశేఖర్ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న శంకరనాయక్

ప్రాంగణ ఎంపికల్లో 28 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్ ఎస్ఎస్ కళాశాల ఉపాధి శిక్షణ విభాగం, దివీస్ ఫార్మాస్యూటికల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 28 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికకు 80 మంది విద్యార్థులు హాజరు కాగా వారిని దివీస్ ఫార్మాస్యుటికల్ కంపెనీ హెచ్ఆర్ కె.శ్రీరామకష్ణ వివిధ దశలలో పరీక్షించి ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ఉపాధి శిక్షణ అధికారి ఏఎన్ శ్రీనివాసరావు, విఎన్ వి కిషోర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ విద్యార్థులను అభినం దించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కేంద్ర మంత్రి

జూన్‌లోపు పనులు పూర్తి చేయాలి

- కేంద్ర మంత్రి కె. రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి-గన్నవరం : జూన్ లోపు నూతన టెర్మినల్ పనులు పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ పనులను కింజారపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనుల పురోగతి వివరాలు ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు. కొత్త టెర్మి నల్ భవనంపై వరకు వెళ్లి నిర్మాణ పనులు పరిశీలించారు.

ఆర్‌టిసి కార్గో సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకో వాలని అవనిగడ్డ డిపో మేనేజర్ కే.హను మంతరావు కోరారు. శుక్రవారం చల్లపల్లిలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో, కొరియర్ సేవల కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ తక్కువ చార్జీకే నాణ్యమైన, వేగవంతమైన సేవలు ఆర్టీసీ కార్గో, కొరియర్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ పి.శ్రీధర్, ఏడీసీ బి.వెంకటేశ్వరరావు, నిర్వాహకుడు షేక్ ఎజాస్ అహమద్, పాల్గొన్నారు.

కార్గో సేవలు ప్రారంభిస్తున్న దృశ్యం

హుండీ లెక్కిస్తున్న దృశ్యం

కొండలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.22,16,117

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండాలమ్మ అమ్మవారి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దేవదాయ, ధర్మదాయశాఖ మచిలీపట్నం తనిఖీ అధికారి పర్య వేక్షణలో, మచిలీపట్నం, ఉయ్యూరు, పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన సేవకులు, భక్తులు సుమారు సుమారు 100 మంది సమక్షములో హుండీలను తెరచి తెరచి లెక్కించారు. 57 రోజులకు గాని రూ.20,43,480 లు నోట్లు రూపంలోను, రూ.1,72,637లు నాణెములు రూపంలోను మొత్తము రూ.22,16,117 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : వికలాంగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ కామేపల్లి తులసిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో మచిలీపట్నం ఎంపీ బాలసౌరి విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారి సంస్థ (ఆలింకో) సౌజన్యంతో మంజూరైన రూ.67,07,400లు విలువచేసే ఉపకర ణాలను సామాజిక అధికారిత శివిర్ అంద జేశారు. ఈ సందర్భంగా కష్ణాజిల్లా విభన్న ప్రతిభా వంతుల, హిజ్రాల, వయో వద్ధుల సంక్షేమ శాఖ, కతిమ అవయవాల తయారి సంస్థ (అలింకో) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 82 మందికి బ్యాటరీతో నడిచే మూడు చక్రముల బండ్లు, 64 మందికి మూడు చక్రముల సైకిళు ్ళ, 38 మందికి వీల్ చైర్లు, 13 మందికి చంక కర్రలు, 71 మందికి వినికిడి యంత్రములు, 25 మందికి కృత్రిమ అవయవాలు మొత్తం 300 మందికి ఉపకరణాలను అందజేశారు. రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, కామేపల్లి తులసిబాబు, టిడిపి నాయకుడు పంద్రాజు సాంబయ్య, అలింకో అధికారి రవిశంకర్ పాల్గొన్నారు.

ఆలోచింప చేసిన జనవిజ్ఞాన వేదిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ కెరటాలు 2025 కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక" నిర్వహించిన ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింప చేశాయి.స్థానిక హిందూ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న యువ కెరటాల కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థిని విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే విధంగా మెజీషియన్లచే నిర్వహించిన గాజు పెంకులపై మరియు మేకులపై నడిపించే ప్రదర్శనలు తోటి విద్యార్థులను, చూప రులను ఆలోచింప చేశాయి.విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహబ రితంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మూఢ నమ్మకాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జన విజ్ఞాన వేదిక నాయకులు టి సునీల్ మిత్ర, జెవివి రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు , శ్రీరాములు , సుజన్ , కృష్ణాజిల్లా సిఐటియు నాయకులు బూర సుబ్రహ్మణ్యం, టి చంద్రపాల్, మత్రాపు పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

10న వాహనాలు బహిరంగ వేలం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : వాడుకలలో లేని, నిరుపయోగంగా ఉన్న నాలుగు చక్రాల వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో నిరుపయోగంగా ఉన్న బొలెరో, అంబాసిడర్, జీప్ మహేంద్ర వంటి 12 నాలుగు చక్రాల వాహనాలను ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో బహిరంగ వేలం వేస్తామన్నారు. వేలంలో పాల్గొనేవారు 10 వేల రూపాయల ధరావతు(డిపాజిట్) చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు పరిపాలనాధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం మచిలీపట్నంలోను, మరియు మొబైల్ నెంబర్. 98499 03967 సంప్రదించవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

బిఇడి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో అనుబంధ కళాశాలకు సంబంధించిన బీఈడీ, స్పెషల్ బీఈడీ 4 వ సెమిస్టర్ మరియు ఎం ఫార్మసీ 3-4 సెమిస్టర్, బీఈడీ,స్పెషల్ బీఈడీ వన్ టైమ్ అపార్చునిటీ ఫలితాలను, బీఈడీ 3 వ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలను శుక్రవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మచారి తెలియజేశారు. బీఈడీ స్పెషల్ బిఈడి నాల్గు సిమిస్టర్ పునఃమూల్యాంకనం దరఖాస్తు చేసుకొనేవారు ఈ నెల 17 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుము చెల్లించి ధరకాస్తు చేసుకొనవచ్చని పున:మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్లో www.kru.ac.in పొందుపరచినట్లు వీర బ్రహ్మచారి తెలిపారు.

స్పోర్ట్స్ లీగ్ పోటీల్లో ఎస్‌విఎల్ విద్యార్థులు విజయభేరి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల రెండో తేదీన విజయవాడలోని కానూరు కెసిపి సిద్ధార్థ ఆదర్శ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ 2024 జిల్లాస్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలలో అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారు. కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించగా వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను శుక్రవారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎనిమి నాగేశ్వరరావు, విద్యార్థులతో పాటు పిడి తిరుపతమ్మను కూడా అభినందించారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు సిబ్బంది కూడా విద్యార్థులను అభినందించారు.

డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి మోపిదేవి : పాఠ్యాంశాలపై విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించేందుకే డిజిటల్ క్లాస్ రూములు ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి దొమ్మరాజు చంద్రశేఖర్ రాజు తెలిపారు. మోపిదేవిలో గల మత్స్యకార బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గహంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న యస్.ఆర్ శంకర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో చంద్రశేఖర్ రాజు ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా డిజిటల్ క్లాస్ రూమ్ ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 104 రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తుండగా, ఉమ్మడి కష్ణాజిల్లాలో 8 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆరవ తేదీ సోమవారం మంత్రి సవిత లాంచనంగా డిజిటల్ రూమ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నో సేవలు అందించిన యస్.ఆర్ శంకర్ పేరిట ప్రభుత్వం రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ ఆర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారి రమేష్, వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి అవనిగడ్డ దివ్య, వార్డెన్లు కుంభా లంకేశ్వరరావు పాల్గొన్నారు.

క్లాస్ రూం పరిశీలిస్తున్న దృశ్యం

విజేతలకు బహుమతులందజేస్తున్న దృశ్యం

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సత్యనారాయణపురంలోని ఎకెటిపి ఉన్నత పాఠశాలలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు ఉపాధ్యాయురాలైన సంధ్యా వాణి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలేకు 9 సంవత్సరాల వయసులోనే వివాహం జరిగిందని భర్త సహకారంతో చదువుకొని బాలికల కోసం ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పెట్టిన, మొక్కైనా దీక్షతో, పట్టుదలతో ఆమె పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం పాఠశాలను స్థాపించి దేశంలోని మొదటి ఉపాధ్యాయురాలు అయిందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలకు ప్రశంసా పత్రం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రభ, పద్మావతి, లక్ష్మీ కుమారి, ప్రభాకర్, కృష్ణారావు ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : స్థానిక కెఎల్ రావు నగర్‌లో గల రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే 194 జయంతి వేడుకలు బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ డా. ఎన్.వి. రావు అధ్యక్షతన ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలతో సావిత్రి బాయికు నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా టిడిపి నాయకులు, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కె. నాగుల్ మీరా పాల్గొని మాట్లాడారు. మహిళల సమానత్వం, సామాజిక న్యాయం కొరకు విద్య అభివృద్ధికి సావిత్రి బాయి పూలె కృషి మరువలేనిదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడారు.

పదోతరగతి మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని కనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెటీరియల్‌ను ఆ గ్రామానికి చెందిన అత్తునూరి వెంకట శివారెడ్డి అందజేశారు. శుక్రవారం పాఠశాలలో ఉన్న 49 మంది విద్యార్థులకు అందజేసిన ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ గూడవల్లి రాఘవరావు ఉన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రతి పెన్షన్‌దారుడు జనవరి 1 నుండి ఫిబ్రవరి నెల ఆఖరి వరకు లైఫ్ సర్టిఫికెట్లు డిజిటల్ పద్ధతిలో జీవన్ ప్రమాణం పోస్టల్ ద్వారా తీసుకో నున్నట్లు జగ్గయ్య పేట ఎస్‌టిఒ ప్రఫుల్ల కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్లు తీసుకొనుటకు ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ (ఒటిపి కొరకు), పిపిఒ నెంబర్ (పెన్షన్ పుస్తకం), బ్యాంకు ఖాతా తీసుకొని ట్రెజరీ కార్యాలయంలో గాని, మీసేవ కేంద్రంలో గానీ, ఇంటర్నెట్ సెంటర్లో గానీ, పెన్షన్ దారుల దారుల సంఘంలో గాని ఇచ్చి లైఫ్ సర్టిఫికెట్‌ను నమోదు చేసుకోవాలని కోరారు.

సర్వేలకు అందరూ సహకరించాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వం ఇచ్చిన సర్వేలు ఒకదాని తర్వాత ఒకటి చేయాల్సి వస్తుందని ఈ సర్వేలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సహకరించాలని మండల పరిషత్ అభివద్ధి అధికారిని అనురాధ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీ ప్రసన్న రాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా మైలవరం తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగోన్నతిపై త్వరలో వెళ్తున్న సందర్భంగా ఎంపిడిఒ అనురాధ తదితరులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొన్ని శాఖల అధికారులు తమకు సంబంధం ఏమిటి అని తప్పించుకుంటున్నారని విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది, అగ్రికల్చరల్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు సర్వేలను నిరాకరిస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. పిఎం సూర్య గర్సోలార్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

జగ్గయ్యపేట ఎస్ఐ జి.రాజు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు పందెంరాయుళ్లను హెచ్చరిస్తున్నారు. త్వరలో సంక్రాంతి పండుగ ప్రారంభం కాబోతున్న తరుణంలో ఆ మూడు రోజులు జగ్గయ్యపేటలో పలు ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేసి కోడి కాళ్ళకు గజ్జెల మాదిరిగా కోడి కత్తులను కట్టి హింసతో పందేలను ఆడించబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు సంక్రాంతి పండుగ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గ ప్రాంతంలో కోడి పందాలు బహిరంగంగానే జరిగాయని, ఈ పందేలలో కోడికి పదునైన కత్తులు కట్టి వాటిని హింసించి, ఆ హింసతో కోడి పందేలలో లక్షల కోట్ల రూపాయల నగదును బెట్టింగ్‌లు కాయడం ప్రతి ఏటా జరిగేదే. బరులలో బెట్టింగ్‌ల పేరుతో చట్ట వ్యతిరేక గుండాట, పేకాట, లోనా బయట, కాయిరాజా కాయి లాంటి ఆటలను సైతం నిర్వాహకులు ఏర్పాటు చేస్తుంటారు. ఇటువంటి చట్ట వ్యతిరేక ఆటలను బరులు కట్టి సంక్రాంతి సందర్భంగా నిర్వాహకులు నిర్వహిస్తుంటే పోలీసులు, స్థానిక అధికారులు మాత్రం చేతులెత్తేస్తున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. పోలీసులు మాత్రం అవగాహన కార్యక్రమాలు చేపట్టి చేతులు దులుపుకొన్నారు. గతంలో జరిగిన కోడి పందాలను నిర్వహిస్తుంటే అధికారులు కళ్ళప్పగించి చూసారనే విమర్శలు వినిపిస్తున్నాయి. త్వరలో సంక్రాంతి పండుగ ప్రారంభం కాబోతున్న తరుణంలో జగ్గయ్యపేట పట్టణ యస్ఐ జి.రాజు జగ్గయ్యపేట ప్రాంతంలో కోడి పందాల నిర్వహణ విషయమై అడగ్గా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల, స్థానిక సిఐ వెంకటేశ్వరరావు ఆదేశానుసారంగా కోడి పందేలు, చట్ట వ్యతిరేక ఆటల నిర్వహించడం నేరమన్నారు. ఇప్పటికే గతంలో కోడి పందాలను నిర్వహించి నేర చరిత్ర గల వారిని బైండోవర్ చేస్తామన్నారు. ఎవరైనా ఇటువంటి ఆటలను నిర్వహించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు.

వలంటీర్ల భిక్షాటన

ప్రజాశక్తి - విజయవాడ :

తమకు న్యాయం చేయాలని ఉద్యోగాలు నుండి తొలగిస్తే రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందని వలంటీర్లు విజయవాడ లెనిన్ సెంటర్లో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వలంటీర్స్ అసోసియేషన్ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వలంటీర్లకు ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని, వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలివ్వాలని లేకుంటే వాలంటీర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఉగాది పండుగ సందర్భంగా వాలంటీర్లకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు యూటర్న్ తీసుకోవడం సరికాదని ఎన్నికల సమయంలో ఇచ్చినా హామీ మేరకు వాలంటీర్లకు న్యాయం చేయాలని, బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వర్లరాజు, బి.నాసాజీ, నాయకులు ఎం.సాయి కుమార్, కె.కార్తీక్, రంజిత్ యూనియన్ నాయకులు జి.మమత, దమ్ము రమేష్, జిలాని, జహీరుద్దీన్, ఎస్.దుర్గ, పి.నరేష్, సిహెచ్.కళ్యాణ్ పాల్గొన్నారు.

5న సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కమ్మవారి సేవా సమితి గ్రేటర్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ ఆదివారం గంగూరులోని ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ క్యాంపస్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు, సంక్రాంతి సంబరాల నిర్వాహకులు కిలారు ఫణి ప్రసాద్ తెలిపారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. ఆటలు, పాటలు, రంగవల్లుల పోటీలు, నృత్యాలతో మన సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. లబ్బీపేటలోని ఒక హోటల్‌లో కమ్మవారి సేవా సమితి గ్రేటర్ విజయవాడ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సంక్రాంతి సంబరాల ఆహ్వాన పత్రికను సమితి సభ్యులు కిలారు ఫణి ప్రసాద్, వేములపల్లి అనురాధ, ముత్తవరపు శివరామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో సమితిని ప్రారంభించామని, అప్పుడు కేవలం 500 సభ్యులు మాత్రమే ఉన్నారని, నేడు 1300 మంది సభ్యులకు తీసుకువెళ్లామన్నారు. పెనమలూరులో కిలారు రామ్మోహన్ రావు ఉచితంగా స్థలం ఇచ్చారని, అందులో వసతి గృహాన్ని నిర్మించడం జరిగిందని, అందులోనే ఆడపిల్లలు ఉంటారన్నారు. పందెపు ఎడ్లు, పొట్టేళ్లు, కోడి పుంజులు, పక్షులు, వివిధ జంతువుల ప్రదర్శన, వీర నాట్యం, గరగలు, డప్పు దరువులు, కోలాటం, హరిదాసు, గంగిరెద్దుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణలుగా ఉంటాయన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు వివిధ రకాల ఆటల పోటీలు, రంగవల్లుల పోటీలుంటాయన్నారు.

నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్నికలకు పోటాపోటీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ల కోసం పోటీ నెలకొంది. ఎమ్మెల్యే తర్వాత అంతటి హోదా కలిగిన పదవి మార్కెట్ యార్డు చైర్మన్. కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ గా దాదాపుగా తెదేపా సీనియర్ నేత కోగంటి బాబుకు ఖరారు అయినట్లు సమాచారం. గత ఐదు సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కి ఎన్నో సేవలు చేశారు. కోగంటి బాబు పార్టీకి ఎంతో అండగా ఉన్నారు. ప్రతిపక్షంలో పార్టీ క్యాడర్ కు అండదండగా ఉన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న ప్రతిపక్షంలో కూడా ఆ సమస్యను పరిష్కరించారు. నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీ అవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునే పనిలో నందిగామ, చందర్లపాడు తెలుగు తమ్ముళ్ళు పోటీ పడుతున్నారు. సీనియారిటీ విధేయత ఆధారంగా చైర్మన్ పదవిని కట్టబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 6 మార్కెట్ యార్డు చైర్మన్‌లలో మూడు ఓసి రెండు బిసి ఒకటి ఎస్సీకి కేటాయిస్తున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం సంక్రాంతి నాటికి భర్తీ చేయ నున్న నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా రెండు మార్కెట్ యార్డు చైర్మన్ పదవులపై నియోజకవర్గంలో ఆసక్తి రేపుతోంది.

రెవెన్యూ సదస్సులో ఏడు అర్జీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : శనివారం రాజవరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఏడు అర్జీలు వచ్చినట్లు ఆ గ్రామ కార్యదర్శి కొంగల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజ కుమారి పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తక్షణమే తమ దృష్టికి తేవాలని సభాముఖంగా తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ చెన్నుపాటి నరసింహా రావు, ఎంపీటీసీ సభ్యురాలు వేల్పుల విజయమ్మ, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో బాలుడికి గాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:

కోతుల దాడిలో ఓ బాలుడు గాయపడ్డాడు. ఈ సంఘటన కొండపల్లి కొల్లి ఆది నారాయణ స్ట్రీట్ లోని క్లబ్ వెనుక రోడ్డులో శుక్రవారం జరిగింది. బంక కాంతారావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య, కుమార్తె (5), కుమారుడు కౌశిక్ (4) ఉన్నారు. శుక్రవారం పిల్లలను ఇంటి వద్ద ఉంచి భార్యాభర్తలు పనిమీద బయటకు వెళ్లారు. కౌశిక్ ఇంట్లో ఆడుకుం టుండగా కోతులు ఇంట్లోకి ప్రవేశించి దాడిచేసి గాయ పరిచాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బాలుడిని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నీటి సంఘం మాజీ అధ్యక్షుడు గోపయ్య మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలుకు చెందిన ప్రముఖుడు పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకం సంఘం మాజీ అధ్యక్షుడు కాకాని గోపయ్య (54) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాజీమంత్రి నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

యుటిఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : యుటిఎఫ్ డైరీ, కేలండర్‌ను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ సాహెబ్, యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షులు అల్లిక నరసింహరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.పల్లవి, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు టి.జయసుధ, మండల శాఖ గౌరవాధ్యక్షులు వి.వి.సుబ్బారావు, మండల కార్యదర్శి ఎం.డి.మునీర్ బాషా, మండల కార్యవర్గ సభ్యులు యం.పరమేశ్వరరావు, యుటిఎఫ్ సభ్యులు బి.లింగయ్య, ఎం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ నెల నాలుగో తేదీ శనివారం పలు గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు గంపలగూడెం ఎఇ కొమ్ము వాసు తెలిపారు. మండలంలోని మేజర్ లైన్ల నిర్మాణంలో భాగంగా ఈ అంతరాయం అన్నారు. పెనుగొలను సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రాజవరం, చల్లగుండ్ల వారిపాలెం, సత్యాలపాడు, మేడూరు చెన్నవరం, ఆర్లపాడు, చింతల నరవ, తునికిపాడు, దుందిరాలపాడు, గాదవారిగూడెం, జింకల పాలెం గ్రామాల్లో ఈ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించాలన్నారు.

ద్విచక్ర వాహనాలు దహనంపై బాధితుడి ఫిర్యాదు

ప్రజాశక్తి - భవానీపురం : తమ ద్విచక్ర వాహనాలను తగుల బెట్టిన వారిపై కుమ్మరిపాలెంకు చెందిన షేక్ మెహమ్మద్ ఖాసిం శుక్రవారం భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధిలో ఖాసిం కుటుంబ సభ్యులతో కలిసి నివాసం వుంటున్నారు. ఖాసిం భవానీపురం శివాలయం సెంటర్‌లో హాలీవుడ్ చెప్పుల షాపులో సేల్స్‌మెన్‌గా పనిచేస్తుంటాడు. ఈ నెల 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 1.30 గంటల సమయంలో కొట్టేటి కోటయ్య వీధిలో వారి ఇంటి ముందు పార్కింగ్ చేసిన మోటారు సైకిల్, మెల్లేటి కాశిబాబు ద్విచక్ర వాహనం, మర్రిపూడి శ్రీనివాసులు మోటారు సైకిల్, వెలగపూడి రాజేశ్వరి మోటారు సైకిల్, కొద్ది దూరంలో వున్న ఎస్‌కె బాజీ మోటారు సైకిళ్ళను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. వెంటనే షేక్ మెహమ్మద్ ఖాసి, చుట్టుపక్కల వారు లేచి మంటలను ఆర్పివేశారు. కానీ అప్పటికే ద్విచక్ర వాహనాలు ఐదు పూర్తిగా కాలిపోయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై ఆరా తీశారు. వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్రవాహనాలను దుర్మార్గంగా తగలబెట్టారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని కోరారు.

సావిత్రి బాయి జీవితం ఆదర్శనీయం

దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతిని కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆమె జీవితం ఆదర్శనీయమని పలువురు కొనియాడారు.

ప్రజాశక్తి-గుడివాడ : దేశప్రథమ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయమని పులువురు సాహిత్యాభిమానులు కొనియాడారు. శుక్రవారం స్థానిక ఓల్డుటౌను ప్రాథమిక పాఠశాలలో సాహితీ స్రవంతి, సాహితీ మిత్రులు, భారత ప్రజాతంత్ర మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి సభను నిర్వహించారు. సాహితీ స్రవంతి గుడివాడ శాఖ సహాయ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సభలో సాహితి స్రవంతి అధ్యక్షుడు లంకా సురేంద్ర సాహితీ మిత్రులు అధ్యక్షులు వసుధా బసవేశ్వరరావు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి పి రజిని, శివకుమారి, సాహితీ స్రవంతి కోశాధికారి యలమర్తి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గోవర్ధనా చార్యులు, అవిరినేని వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ప్రసంగించారు. అలాగే ఏ జీకే మున్సిపల్ హై స్కూల్‌లో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం, ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శి నాగేంద్ర ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల అధ్యక్షులు పండు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి, నగర కార్యదర్శి కొడాలి సుజాత, కమిటీ సభ్యులు బూర. భవాని, తాడంకి స్వర్ణలత, పెటేటి స్రవంతి, పెట్టేటి ఎస్తేరమ్మ, పేటేటి లావణ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక :** నాగాయలంక లోని బోస్ విగ్రహం సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు లంకే శ్రీనివాస ప్రసాద్, ఎదురుమొండి ఎంపీటీసీ సభ్యులు మోక ప్రసాద్, బీసీ సంఘాల నాయకులు నాగిడి తాతారావు, కారాని ధనుంజయ, విశ్వనాథపల్లి వెంకటస్వామి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాల 1లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 జి జగన్ మోహన్‌రావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** స్థానిక సీఆర్ ట్రస్ట్ లో పూలే జయంతి జరిగింది. డీఅర్ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ సంఘ నేత కామరాజుగడ్డ మోహన్, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, నవ్యాంధ్ర ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాస్, విశ్రాంత ఫోర్ మెన్ ఉప్పాల సాంబశివరావు, బీసీ సంఘ నేతలు కేశనకుర్తి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ బొప్పన భాను, దివిసీమ లలిత కళాశామితి ప్రధాన కార్యదర్శ కునప రెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు(కన్నయ్య), కొల్లూరి వాసు, టిడిపి సీనియర్ నాయకులు మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** బొడ్డపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘంటసాల కళాపీఠం అధ్యక్షులు కాటూరి వెంకట మురళీకష్ణ అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం మహిళ ఉపాధ్యాయునిలకు సన్మానం చేశారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి, గ్రామసర్పంచ్ మూడే శివశంకర్ పాల్గొన్నారు. బాపట్ల నాగేశ్వరావు, హెచ్ఎం జయరాజు, ఉపాధ్యాయులు నాగబాబు, సుమలత, సత్య లక్ష్మి పాల్గొన్నారు.

గుడివాడలో మాట్లాడుతున్న ఐద్వా కార్యదర్శి రజని

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారానికి బుద్ధప్రసాద్ ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న ఆదర్శప్రాయులను స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ని కూడా స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులకు వివరాలు తెలుపుతూ అనపర్తి శ్రీ రామకష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా అందించే స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం 2025 కు బుద్ధ ప్రసాద్ ను ఎంపిక చేసామన్నారు. ఆయనతోపాటు చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల శాఖ సలహాదారు బ్యారేజి నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు స్వామి వివేకానంద ఎక్సలెంట్ అవార్డు 2025కు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గౌడయ సంప్రదాయకులు రాధా మనోహర్ దాస్, ప్రభు జి లను ఎంపిక చేసామని వివరించారుఈ నెల 23న అనపర్తి(దుప్పలపూడి) ఆర్ వి ఆర్ కన్వెన్షన్‌లో పురస్కార గ్రహీతలకు నగదు ప్రశంస పత్రం జ్ఞాపకాలతో సత్కరిస్తామని తెలిపారు.

పోలీసులు సమన్యాయం పాటించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఫ్లెక్సీల తొలగించే విషయంలో పోలీసు వారు చట్టాన్ని సమానంగా అమలు చేయాలని వైసిపి అభిమాని, యువ నేత బడే గౌతం సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాలకులకు ఒక రూలు, ప్రజలకు ఒక రూలు, ప్రతిపక్ష పార్టీలకు ఇంకొక రూలు ఉంటుందని అవనిగడ్డ పోలీసు వారు నిరూపించారని తెలిపారు. అవనిగడ్డలో నిబంధనలకు విరుద్ధమని పేరుతో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ వేయించుకున్న ఫ్లెక్సీలను మాత్రమే ఉంచి మిగతా ఫ్లెక్సీలను గురువారం అర్ధరాత్రి ఎవరు చూడని సమయంలో తొలగించడం ప్రభుత్వ పనితీరు పోలీసుల వ్యవహార శైలి హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారులు చట్టపరిధిలో పనిచేస్తున్నట్లయితే ఎమ్మెల్యే వేయించుకున్న ఫ్లెక్సీలను కూడా తొలగించాలని, ఫ్లెక్సీల విషయంలో కూడా అధికారులు పక్షపాతం చూపరాదని గౌతమ్ పోలీసులకు సూచించారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వం పెనుభారం మోపిందని సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేశ్ డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ స్థానిక సుందరమ్మ పేటలో శుక్రవారం కరపత్రాలు పం పిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపుతో పేద, మధ్యతర గతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పెంచి చార్జీలు తగ్గించకపోతే ప్రజాపోరాటం చేస్తామన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, గన్నవరం మండల శాఖ నూతన కమిటీ ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పి. శ్రీనివాసరావు, ఎం. మనోహర్ శుక్రవారం తెలిపారు. మండల అధ్యక్షునిగా ఎం. అశ్వినీ కుమారి, (జెడ్ పి హెచ్ ఎస్ , దావాజిగూడెం,) మండల ప్రధాన కార్యదర్శిగా కె. రాజ్యలక్ష్మి, (ఎంపీపీస్ , కేసరపల్లి,) మండల గౌరవాధ్యక్షునిగా ఎం.వీరబాబు, (జెడ్ పి హెచ్ ఎస్ , కేసరపల్లి,) కష్ణా జిల్లా గౌరవాధ్యక్షునిగా ఎన్. రవీంద్ర భవాని (బాయ్స్ గన్నవరం),లను నియమించినట్లు చెప్పారు. నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె. హరి శరణ్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాద్యాయులకు 30 శాతం ఐ.ఆర్ ను ప్రకటించాలని కోరారు.

సాగు భూముల్లో బుసక మాఫియా ప్రైవేటు సర్వే

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలం లోని రొయ్యూరు శివారు తోడేళ్లదిబ్బ లంక గ్రామస్తులు సాగు చేస్తున్న భూములలో ప్రైవేటు వ్యక్తులు సర్వే నిర్వహించి జెండాలు పాతి అక్రమంగా బుసక తోలుకునేందుకు శుక్రవారం ప్రయత్నం చేశారు. గ్రామానికి చెందిన గంగిశెట్టి సత్యనారాయణ, గంగిశెట్టి నాంచారయ్యల పొలంలో సీతారెడ్డి అనే వ్యక్తి కొంతమంది ప్రైవేటు సర్వే చేసే వ్యక్తులను తీసుకువచ్చి తమ పొలాలలో సర్వేజండాలను పాతారని తెలిపారు. సీతారెడ్డి అనుచరులను అడ్డుకొని జండాలను పీకి పారేశామని తెలిపారు. తాసిల్దార్ కుసుమకుమారికి ఫోన్ చేసి బాధితులు తమ పరిస్థితిని తెలిపారు. ఆ భూముల్లో ఇసుక తవ్వకాల గురించి తమ వద్దకు ఏ విధమైన అర్జీలు రాలేదని, ఆ ఇసుక భూములు గురించిన విషయం తనకు తెలియదని తాసిల్దార్ కుసుమకుమారి తమకు తెలిపారని బాధితులు తెలిపారు. మండలానికి చెందిన ఓ ప్రముఖ నాయకుడు తమను పంపించారని సీతారెడ్డి అన్నాడని సత్యనారాయణ తెలిపారు. దీంతో స్థానిక పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కు స్థానిక పోలీస్ స్టేషన్లో తమ పరిస్థితిని తెలిపామని అన్నారు. గత 50 సంవత్సరాల నుంచి ఆ భూములలో పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అక్రమార్జన కోసం కొంతమంది తమ భూములపై కన్నేసి, ఇసుక, బుసకను తరలించి సొమ్ము చేసుకుని తమ జీవన అభివద్ధి మీద దెబ్బ కొట్టాలని చూస్తున్నారని రైతులు వాపోయారు.

సర్వే చేస్తున్న దృశ్యం

సంక్రాంతి పందేలు...తగ్గేదేలే

- శిబిరాల ఏర్పాటుకు తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు
- తమకే అవకాశం ఇవ్వాలని నేతలపై ఒత్తిడి
- పందెపు కోళ్లు సిద్ధం

ప్రజాశక్తి - గన్నవరం : సంక్రాంతి సంబరాల పేరుతో గత 10 ఏళ్లుగా గన్నవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరాలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసింది. ఇప్పటి నుంచే అంపాపురం, ముస్తాబాద, తెంపల్లి, మర్లపాలెం, చినావుటపల్లి పొలాలను ఎంపిక చేసే పనిలో ఉన్నారట. ప్రభుత్వం మారడంతో నిర్వాహకులు కూడా మారుతున్నారు. ఎన్నికలకు ముందు పలువురు వైకాపా నాయకులు తెదేపాలో చేరారు. గత ఐదేళ్లుగా శిబిరాలు ఏర్పాటు చేసిన వారికి కాకుండా కొత్తవారికి ఈ సంక్రాంతికీ 'అవకాశం' లభించనుందని తెలుస్తోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కొందరు పెద్ద శిబిరాల ఏర్పాటుకు తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారని సమాచారం. అయితే కొందరు తెదేపా నాయకులు తమకే అవకాశం ఇవ్వాలని నేతలపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. మర్లపాలెం, తెంపల్లి, చిన్న అవుటపల్లి గ్రామాల్లో పెద్దగా మార్పు చేర్పులకు అవకాశం లేదట. ఇక రాష్ట్ర స్థాయిలో 'పేరున్న' అంపాపురం శిబిరం ఈసారి ఎవరి ఆధ్వర్యంలో నిర్వహిస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. పండగ సమీపిస్తున్నందున ఇప్పటికే పందెపు కోళ్లను సిద్ధం చేయడం జరుగుతోంది. వాటికి 'శిక్షణ', ఇతర ప్రాంతా లకు చెందిన పందెపురాయుళ్లతో సంప్రదింపులు ఊపందుకున్నాయని పందేల రాయుళ్ల చెప్తున్నారు. కోడి పందాలు పేకాట శిబిరాలు పెడితే మూడు రోజులపాటు భారీగా జేబులు నింపుకోవచ్చని, గతంలో శిబిరాలు పెట్టి లక్షల్లో సంపాదించుకున్న వ్యక్తులే నిదర్శనం అంటున్నారు. కోడి పందాలు, పేకాటక తోడు ఈ శిబిరాల్లో పెద్దబజార్-చిన్నబజార్, గుండాట, నెంబ ర్లాట వంటి అనుబంధ జూద కేంద్రాలు, తినుబండారాల దుకాణాల ఏర్పాటుకు ఈసారి రేట్లు పెంచాలని అనుకుంటున్నారట. ఇప్పటికే పలువురు ధరావత్తు చెల్లించి దుకాణాలను రిజర్వు చేసుకున్నట్లు తెలుస్తోంది. మిగతా వ్యాపారాలకు భిన్నంగా స్థిరాదాయం లభించే వాహనాల 'పార్కింగ్ కోసం పోటీ ఏర్పడిందని అంటున్నారు. గత ఏడాది ద్విచక్ర వాహనానికి రూ.25 నుంచి 50. కార్లకు రూ. 100 నుంచి 200 వసూలు చేశారు. దీన్ని దక్కించుకున్న వారికి రూ. లక్షల్లో లాభం వచ్చింది. అందుకే ఈసారి పోటీ పెరిగిందని చెప్తున్నారు. సంక్రాంతి సంబరాల పేరుతో కోడి పందేలు, జూద శిబిరాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించడం షరా మామూలే అన్నట్లుగా తయారైంది. రాజకీయ, 'ఆర్థిక ఒత్తిడులతో ఆ నాలుగు రోజులు తప్పుకోవడం షరా మామూలైంది. ఇప్పుడూ అలానే జరుగుతుందనే విశ్వాసంతో శిబిరాల నిర్వ హణకు పలువురు సిద్ధమవుతున్నారు. అయితే గన్నవరం నేత మాత్రం ఈ జూద కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తుంది. పండుగ పేరుతో చూసి చూడనట్లు వదిలేయాలని ఆయనపై కొందరు ఒత్తిడి చేస్తున్నట్లుగా వినికిడి. ఏం జరుగుతుందో చూడాలి. అయితే పండుగ మూడు రోజులు శిబిరాలు పెట్టడం ఖాయమని కొంతమంది పందాలు వేసేవారు బహిరంగంగానే చెబుతున్నారు.

'నార్ల చిరంజీవి' భావాలు నేటికీ మార్గదర్శకం

కవి, విమర్శకులు సీతారాం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేటి బాలలే రేపటి బాలలని దాదాపు శతాబ్దం క్రితమే గుర్తించి, వారి హదయాలను చక్కటి అభివద్ధికరమైన భావాలతో నింపేందుకు సాహిత్యాన్ని సష్టించిన సజనశీలి నార్ల చిరంజీవి అని కవి, విమర్శకుడు సీతారాం అన్నారు. 35 వ విజయవాడ పుస్తక మహోత్సవం రెండవ రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై నిర్వహించిన నార్ల చిరంజీవి గారి శతజయంతి సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. 70యేళ్ల క్రితం నార్ల చిరంజీవి రచించిన తెలుగుపూలు నేటికీ బాలలకూ, బాలలున్న తల్లిదండ్రులకూ ఉపాధ్యాయులకూ చదవవలసిన పుస్తకం అన్నారు. అయితే తెలుగు సాహిత్యానికీ, తెలుగుజాతికీ నార్ల చిరంజీవి చేసిన సేవ బాలసాహిత్యానికి మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన తన రచనల ద్వారా అభ్యుదయ భావాలు, ప్రజాస్వామ్య పరిరక్షణకూ పాటుపడ్డారని చెప్పారు. ఎంతో క్లిష్టమైన సామ్యవాద భావాలను పిల్లలకు కథల ద్వారా నేర్పిన ఘనత నార్లచిరంజీవిదని ఆకాశవాణి పూర్వసంచాలకు ముంజులూరి కష్ణకుమారి అన్నారు. వివిధ కథలను ఉదహరిస్తూ హింస లేకుండా సామ్యవాద భావాలను ఎలా సాధించవచ్చో ఆయన సూచించారన్నారు. ఈ సభకు శ్రీశ్రీ పబ్లిషర్స్ అధినేత, సాహితీ మిత్రులు సంస్థ నిర్వాహకులు విశ్వేశ్వరరావు సభలో పాల్గొన్నారు.

35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో నేటి కార్యక్రమాలు

రామోజీరావురావు సాహిత్యవేదికపై కార్యక్రమాలు

జనవరి 4 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు

ఎమ్మెస్కో పబ్లిషర్స్ వారి 'మన ఫస్ట్ రీల్'ఆవిష్కరణ సభ

ముఖ్యఅతిథి: ప్రముఖ సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ

రచయిత: శ్రీ జయదేవ్ పాల్గొంటారు

సాయంత్రం 7 గంటలకు

శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవ సభ

ముఖ్యఅతిథి ప్రముఖ దర్శకులు శ్రీ త్రివిక్రమ్ శ్రీనివాస్.

రతన్ టాటా ప్రతిభా వేదికపై బాలల కార్యక్రమాలు

సాయంత్రం 5 గంటల నుండి 7-30 గంటల వరకు

–మిమిక్రీ తో కథ చెప్పడం

లోగో ఆవిష్కరిస్తున్న టి.డి.జనార్ధన్

మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రం టైటిల్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చెలిమి విజన్ పతాకంపై పి.ఎం.సుందరరావు దర్శకత్వంలో రూపొందిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రం టైటిల్ లోగోను ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం– పుస్తక మ హోత్సవ వేదికపై సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఎన్టీఆర్ లిటరరీ ట్రస్టు ఛైర్మన్, ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ ఈ చిత్రం ద్వారా జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను ఈతరం వారికి పరిచయం చేయడం ఎంతో ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ వ్యవస్థాపకులు గోళ్ళ నారాయణరావు, విద్యావేత్త, రచయిత డాక్టర్ గుమ్మా సాంబశివరావు, మల్లెతీగ కలిమిశ్రీ, చిత్రకారులు కళాసాగర్, వేణుగోపాల్, రచయిత శ్యామ్, వి.నిర్మాత దర్శకుడు పి.ఎం.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

'శర్మ శతకం' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సామాజిక, సమకాలీన, రాజకీయ అంశాలను స్పృశిస్తూ కవి, రచయిత శర్మ.సిహెచ్ రాసిన 'శర్మ శతకం' పద్య సంపుటి శుక్రవారం ఆవిష్కృతమైంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న 35వ విజయవాడ పుస్తక ప్రదర్శన ఇందుకు వేదికైంది. అచ్చంగా రచయితల కోసమే ఏర్పాటుచేసిన రైటర్స్ స్టాల్‌లో సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శర్మ రాసిన పద్యాలు సమాజానికి ఉపకరిస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రచయిత శర్మ.సిహెచ్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ చిల్లర భవానీదేవి, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, 64 కళలు డాట్ కామ్ ఎడిటర్ కళాసాగర్ పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవంలో మాట్లాడుతున్న దాసరి రామకృష్ణ

దేశానికే గర్వకారణమైన వారు రతన్ టాటా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పారిశ్రామికరంగానికేకాక, దేశానికే గర్వకారణమైనవాడు రతన్ టాటా అనిప్రముఖ పారిశ్రామికవేత్త , ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ అన్నారు. 35వ విజయవాడ పుస్తకమహోత్సవ ప్రాంగణంలో రతన్ టాటా ప్రతిభా వేదికపై శుక్రవారం నిర్వహించిన రతన్ టాటా సంస్మరణ సభలో రామకృష్ణ మాట్లాడుతూ టాటా ఘనతను వివరించారు. దేశాభివృద్ధిలో పరిశ్రమలకున్న పాత్రను గుర్తించి, దాన్ని సమాజమూ, ప్రభుత్వమూ కూడా గుర్తించే స్థితికి చేర్చిన వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు. పారిశ్రామికవేత్తలకు కూడా సామాజిక బాధ్యత ఉంటుందనీ, అలా ఉన్నప్పుడు మాత్రమే పరిశ్రమలు దీర్ఘకాలిక విజయాలు సాధిస్తాయనీ టాటా నిరూపించారన్నారు. పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షులు కె.లక్ష్మయ్య సభకు స్వాగతం పలికారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి, బాలాంత్రపు నాగప్రసూన ప్రతిభా వేదిక మీద నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.

నిజ జీవితాలను స్పృశించిన నాటికలు

ప్రజాశక్తి - విజయవాడ : అజో – విభొ – కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో జరుగుతున్న కథా నాటిక పోటీలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి. శుక్రవారం '(అ)సత్యం', అనశ్వరం, 'బ్రహ్మాస్వరూపం' నాటికలను ప్రదర్శించారు. మొదటగా "అబద్ధమాడితే వచ్చే అనర్థాలే '(అ)సత్యం' ప్రదర్శించారు. ఉదయం నిద్ర లేచిన మొదలు నిద్రకు ఉపక్రమించే వరకూ అనేక పనులు నిర్వహిస్తుంటాం. తెలిసి కొన్నీ, తెలియక కొన్ని, కావాలని చేసేస్తుంటాం. సమాజంలో మంచీ, చెడూ రెండూ ఉంటాయి. నాణేనికి రెండు వైపులా అన్నట్లుగా మనుషుల్లోనూ మంచివారూ, చెడ్డవారూ ఉంటారు. సత్యం అంటే నిజం చెప్పేవారు. ఎప్పుడూ తమ నిజాయితీని ప్రదర్శిస్తుంటారు. అదే అబద్ధాలు చెప్పేవారు నిరంతరం ఎవరో ఒకరిపై చేతులు పెట్టి మోసాలను కొనసాగిస్తూనే ఉంటారు. మంచి, చెడు విచక్షణ ఉండకపోతే సమాజంలో జరిగే అనర్థాలను పట్టిచూపిన నాటిక '(అ)సత్యం'. విశాఖపట్టణానికి చెందిన శ్రీచైతన్య కళాస్రవంతి కళాకారులు ప్రదర్శించారు. మూలకథ సుధా మోదుగు, నాటకీకరణ పిన్నమనేని మత్యుంజయరావు, దర్శకత్వం పి.బాలాజీనాయక్. సాయంత్రం 6.15 నుంచి 7.30 వరకు "సరిలేరు నీకెవ్వరు" విశిష్ట దళిత సాహిత్య పురస్కార ప్రదానం జరిగింది. డాక్టర్ కోయి కోటేశ్వరరావును ఈ అవార్డుతో ఘనంగా సత్కరించారు.

అనశ్వరం...

"నోరు అదుపులో లేకపోతే 'అనశ్వరం' నోరు బాగుంటే ఊరు బాగుంటుంది. డాబు, దర్పం, అహంకారాన్ని ప్రదర్శిస్తే ఎవ్వరూ దగ్గరకు రానివ్వరు. అవసరానికి మించి ఏదీ అతిచేయరాదు. అవసరం వచ్చినప్పుడు, సమస్యల్లో ఉన్నప్పుడు స్పందించటం ముఖ్యం. అవసరమైనప్పుడు స్పందించటం, సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడటం, చావైనా, రేవైనా తేల్చుకోవటం కూడా ముఖ్యమే. ఇలాంటి విషయాలను పట్టిచూపుతూ సాగిన నాటిక 'అనశ్వరం' రాత్రి 8 గంటలకు ప్రదర్శించారు.. మూలకథ, నాటకీకరణ బర్రె సత్యనారాయణ, దర్శకత్వం డివి.చంద్రశేఖర్. విజయవాడకు చెందిన శ్రీకష్ణా ఆర్ట్ థియేటర్ వారు ప్రదర్శించారు. ప్రకతి ప్రకోపిస్తే 'బ్రహ్మాస్వరూపం' ప్రపంచం, మానవత్వంమనిషికి, దైవత్వానికి మధ్య రాత్రి 9.30 గంటలకు 'బ్రహ్మాస్వరూపం'ను విజయవాడకు చెందిన మైత్రీ కళానిలయం కళాకారులు ప్రదర్శించారు. మనిషి తన స్వార్థం కోసం ప్రకతి వనరులను నాశనం చేస్తున్నాడు. అవసరానికి మించి సంపాదించుకోవటం, తనే ఎదగాలి, బాగా సంపాదించాలి, అందరికంటే నేనే ఐశ్వర్యవంతుడు కావాలనే దురాశతో ప్రకతి వనరులను సైతం నాశనం చేస్తుంటాడు. జల, వాయు, భూ కాలుష్యాలకు తెగబడుతున్నాడు. ఇలా పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ ప్రకతి వనరులను ధ్వంసం చేస్తున్న క్రమంలో మనిషిలో అహాన్ని ధ్వంసం చేసేందుకు దేవుడు విపత్తులు సష్టిస్తుంటాడు. ఈ క్రమంలో తాము చేసిన తప్పులను తెలుసుకునే ఇతివత్తంగా సాగిన ఈ నాటిక ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది.

చైతన్య కళాస్రవంతి ఉక్కునగరం.. విశాఖ వారి అ-సత్యం నాటికలో ఓ సన్నివేశం

శ్రీ కృష్ణా ఆర్ట్ థియేటర్ ఆర్ట్స్ విజయవాడ వారి 'అనశ్వరం' నాటికలో దశ్యం

ప్రముఖ రచయిత కోయి కోటేశ్వరరావుకు '2025 సరిలేరు నీకెవ్వరు' విశిష్ట దళిత సాహిత్య పురస్కారం అందజేత

నేటి కార్యక్రమాలు :

4న సాయంత్రం 6.15 నుంచి రాత్రి 7.30 గంటల వరకూ విశిష్ట సాహితీసేవామూర్తి జీవిత కాల సాధన పురస్కార సభ.

– రాత్రి 8 గంటలకు తాడేపల్లి అరవింద్ ఆర్ట్స్ కళాకారుల 'విడాకులు కావాలి' నాటిక ప్రదర్శన

– రాత్రి 9.30 గంటలకు ఉత్తరాంధ్ర సౌజన్య కళాస్రవంతి కళాకారుల 'దేవరాగం' నాటిక ప్రదర్శన

రేపటి కార్యక్రమాలు

– 5న సాయంత్రం 6.15 నుంచి రాత్రి 8.15 గంటల వరకు ప్రతిభామూర్తి పురస్కారోత్సవం.

– రాత్రి 8.30 గంటలకు నాటిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం.

విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవరచుకోవాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్దార్థనగర్‌లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాల విద్యార్థులు కేవలం విద్యా బుద్ధులకే పరిమితం కావడం లేదు. తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శెభాష్ అనిపించు కుంటు న్నారు. పాఠశాలలో 'థాంక్స్– ఏ–థన్ కిడ్డుస్ గివింగ్ గాల – లవ్ టు లెర్న్ హ్యాపీ టు షేర్' అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల్ కెజి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, మిఠాయిలతో పటు వివిధ రకాల ఉత్పత్తులను పాఠశాలలో ప్రదర్శించారు. వీటిని విద్యార్థులు తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు, ఉపాధ్యాయులకు విక్రయించారు. ఇలా రూ.3.50 లక్షల నగదును సేకరించారు. వీటిని బుధ, గురు వారాల్లో నగరంలోని కృష్ణలంకలో గల నిర్మల శిశుభవన్, రాఘవయ్య పార్క్ సమీపంలోని నిర్మల హృదయ భవన్, గుణదల పడవలరేవు సెంటర్‌లోని ప్రేమదాన్ మథర్ థెరిసా శరణాలయం, రాజీవనగర్‌లోని వి.ఎం.సి వృద్ధాశ్రమం, బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో గల హెల్పింగ్ హ్యాండ్స్ టుగెథెర్లకు వెళ్లి అక్కడ ఉంటున్న వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, దుస్తులు, దుప్పట్లు, డైపర్లు, కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, చలికోట్లు అందజేసినట్లు పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపల్ సుధా ప్రవీణ ముక్తేవి, అకడమిక్ డీన్ డి.గిరి శేఖర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయా శరణాలయాలకు వెళ్లి వారితో కొద్దిసేపు గడిపారు. వారు తీసుకువచ్చిన వాటిని అందజేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.